వ్యాసం

# బహుముఖ ప్రజ్ఞాశాలి కుసుమ ధర్మన్న



ఆధునిక తెలుగు సాహిత్యంలో ధ్రువతారగా వెలిగిన శ్రీ కుసుమ ధర్మన్న సంఘసంస్కర్తగా గొప్ప ఉద్యమ నాయకునిగా పరిచయమైన సాహితీవేత్త.

శ్రీ కుసుమ ధర్మన్న పేరు వినగానే 'మాకొద్దీ నల్లదొరతనము' అనే గేయం గుర్తుకువస్తుంది.

అంతేకాకుండా దళిత ఉద్యమ నాయకుడిగా నిలబడి కలం పట్టి హరిజన శతకాన్ని వ్రాసి దళితుల ఆవేదనను వ్యక్తం చేసిన సమతావాది మరియు పేదరికంతో అనేక సమస్యలతో వేదనపడే బాధపడే ఇతర కులాల అభ్యున్నతి కృషిచేసిన బహుజన వాది.

కుసుమ ధర్మన్న గారు క్రీస్తు శకం 1884లో రాజమహేంద్రవరంలోని లక్ష్మీ వారపు పేటలో వ్యవసాయ కూలీలైన కుసుమ వీరాస్వామి నాగమ్మ దంపతులకు జన్మించారు. వీరు ఆదిఆంధ్ర జూనియర్ ఎలిమెంట్రీ స్కూల్లో ఐదవ తరగతి వరకు చదివి తర్వాత థర్డ్ ఫారం చదివి ఆయుర్వేదంలో వైద్య విద్వాన్ పట్టా పొందారు. వీరికి తెలుగు సంస్కృతం ఆంగ్లము హిందీ ఉర్దూ భాషలో ప్రావీణ్యం ఉంది.


తొలి తెలుగు దళిత కవి. వ్యాసకర్త, వక్త, ఉద్యమకారుడు, సాహితీ కోవిదుడు, ఆంగ్ల ఆంధ్ర భాషల్లో పండితుడు వీరు మాకొద్దీ నల్ల దొరతనం గేయ రచయితగా ప్రసిద్ధులు ఇతర అణగారిన వర్గాలను సంఘాన్ని సంస్కరించాలని దృక్పథంతో చాలా రచనలు చేశారు.

నిన్నజాతి తరంగిణి, మద్యపాన నిషేధం అసుర పురాణ పద్య కావ్యం అంటరాని వాళ్ళం హరిజన శతకం మాల కాకి ఇలా ఎన్నో పుస్తకాలను రచించారు.


ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో కవిగా రచయితగా కుసుమ ధర్మన్న స్థానం అద్వితీయమైనది శ్రీ ధర్మన్న గారు 1936లో

విజయనగరంలో జరిగిన ఆది ఆంధ్ర మహాసభ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అధ్యక్ష ప్రసంగం చేస్తూ సామ్యవాదాన్ని సహించని హిందూ మతం అనే శీర్షికతో ప్రసంగం వెలువరించారు ఈయన నిమ్న జాతి విముక్తి తరంగణి, వాళ్ళు అంటరాని వాళ్ళా, హరిజన చరిత్ర మొదలైన రచనలు ఎన్నో చేశారు.

1921లో కుసుమధర్మన్న మాకొద్దీ నల్లదొరతనం రాశారు. దళిత వర్గం నుంచి అతి కష్టం మీద చదువుకొని పైకొచ్చి తిరిగి ఆ చదివిన




చదువు తన జాతి మేలు కోసం వెచ్చించిన అతి కొద్ది మంది విద్యావంతుల్లో కుసుమ ధర్మ కవి ఒకరు. దళితులు బ్రిటిష్ పాలనలో కంటే స్థానిక అగ్రవర్ణాల పాలనలో మరింత కృంగిపోతారని మొదటిసారిగా లోకానికి చాటింది కుసుమధర్మన్న కాంగ్రెస్ లో ఉంటూనే మాకొద్దీ నల్ల దొరతనం అంటూ గళం విప్పిన ధైర్యశాలి. ఎస్ సి లు అనుభవిస్తున్న హృదయ విధారకమైన దుస్థితిని తన రచనల ద్వారా తెలియజేశారు. మాకొద్దీ నల్ల దొరతనం దేవా మాకొద్దీ నల్లదొరతనం.




మాకు పదిమందితో పాటు పరువు గలగకుయున్న మాకొద్దీ నల్ల దొరతనం అంటూ కుసుమ ధర్మన్న గారు నల్ల దొరలు చేసే అవినీతిని దోపిడీని తన రచనల ద్వారా ప్రజలకు తెలియజేశారు


కుసుమ ధర్మన్న గారి కృషిని మరింత శ్రద్ధగా వెలికి తీయవలసిన బాధ్యత మనందరి మీద ఉంది .మాల కాకి అనే రచన ద్వారా దళిత మాల కుల వేదనను తెలియజేశారు. ధర్మన్న జాషువా గబ్బిలాన్ని ప్రతీకగా తీసుకున్నట్లయితే వీరు మాల కాకి ప్రతికగా తీసుకున్నారు మాల కాకి అంటే కాకుల్లో ఒక జాతి లావుగా నల్లగా ఉండి అడవుల్లో కొండల్లో ఉండేది.

శ్రీ ధర్మన్నగారు దళిత జాతి విముక్తి కోసం అంబేద్కర్ బాటలో నడిచారు. ఆయన ఆంధ్ర రాష్ట్రంలో గౌరవ అంబేద్కర్ గారి ఆలోచనలను సిద్ధాంతాలను ప్రచారం చేయడమే కాకుండా అంబేద్కర్ భావజాలం అందరిలోకి తీసుకువచ్చింది మొదటిగా శ్రీ కుసుమ ధర్మన్న గారే ఈ క్రమంలోనే జయభేరి పత్రికను స్థాపించి తొలి దళిత సంపాదకుడిగా గుర్తింపు పొందారు.

నాటి సమాజంలో నెలకొన్న అంటరానితనం ముఖ్యంగా దిగువ కులాలు అణిచివేతను చూసి జాతీయోద్యమ కాలంలో SC ల కోసం ప్రపంచానికి పోలికేక వేసినదే శ్రీ కుసుమ ధర్మన్న. తన జీవితాన్ని

జాతికి అంకితం చేసి అతి చిన్న వయసులోనే దివికేగిసారు. బహుముఖీనమైన ధర్మన్న ప్రతిభ ప్రధానంగా అనేక మార్గాల్లో విస్తరించి దళిత పోరాట చరిత్రలో ఆయనే సాటి .తన రచనల రూపంలో దళిత జాతి సంరక్షకుడిగా ధర్మన్న ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారు అనడంలో ఎటువంటి సందేహం లేదు వైద్యరంగం, సాహిత్యం, సృజనా, కళా

రంగం, పత్రిక నిర్వహణ, వక్తృత్వం ,వీటితో ధర్మన్న ఆనాటి ఆంధ్ర సమాజాన్ని ముఖ్యంగా జాతిని ఉత్తేజపరిచారు. జాతీయోద్యమ అనుభవాలను దళిత ఉద్యమంగా మార్చి దళితులకు సామాజిక న్యాయం జరిగేలా కృషి చేయడమే కాకుండా వెనుకబడిన కులాల అభ్యున్నతి కి కృషి చేశారు.




ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను పారద్రోలాలని శుచి శుభ్రతలను నేర్చుకోవాలని. అందరికీ ఉద్బోధించినటువంటి మహా మనిషి.

వృత్తి రీత్యా ఆయుర్వేద వైద్యుడు అయిన ధర్మన్న గారు పేదలకు ఉచిత వైద్యం చేసి ప్రజారోగ్యంకి ఎంతో కృషి సల్పిన మహానుభావుడు.

నిన్న జాతుల అభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలను నమ్మి గౌరవించినప్పటికి, ఆచరణలో లోపాలను ధర్మన్న సహించలేదు. గాంధీగారి యొక్క ఆంధ్ర రాష్ట్ర పర్యటనలో భాగంగా రాజమహేంద్రం వచ్చి హరిజన నాయకులతో సమావేశం నిర్వహించిన సందర్భంలో ధర్మన్న సమావేశాన్ని బహిష్కరించారు.

గాంధీ గారిని ఇతర కాంగ్రెస్ నాయకులను తమ పేటకు రప్పించి బడుగుల గౌరవాన్ని చాటి ప్రపంచానికి వినిపించారు.

శ్రీ కుసుమ ధర్మన్న గారు కందుకూరి వీరేశలింగం గారు చేసే స్థానిక సంస్కరణ కార్యక్రమాలు మరియు గాంధీజీ జాతీయోద్యమ మరియు బిఆర్ అంబేద్కర్ గారి భావాలతో ఎంతో ఆకర్షితులై స్థానిక దురాచారా దళిత ఉద్ధరణ బాంధవుడుగా ఖ్యాతి గడిచిన వ్యక్తి అతను హైదరాబాదులో ఉన్న దళిత ఉద్యమకారులైన భాగ్యరెడ్డి వర్మ బిఎస్ వెంకట్రావు అరిగే రామస్వామి లాంటి నాయకులతో అనునిత్యం సంబంధాలు ఏర్పరచుకుంటూ ఒక బలమైన రచయితగా ఎదిగారు ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ధర్మన్న వృత్తిరీత్యా వైద్యుడైన గాయకుడయ్యారు రాజకీయ నాయకుడు అయ్యారు. పాత్రికేయుడయ్యారు. అందుకే ధర్మన్న ఆశయాలను ఆలోచనలను ఉద్యమస్ఫూర్తిని, సామాజిక సేవను, సమత వాదాన్ని, నేటి తరానికి తెలియజేయవలసిన అవసరం ఉంది. ధర్మన్న గారు ఒక మతానికి ఒక కులానికి సంబంధించిన వ్యక్తి ఎన్నటికీ కాదు. ఆయన గొప్ప ఉన్నత విలువలు కలిగిన మానవతావాది నేటి తరం రాబోయే తరాలకు కుసుమ ధర్మన్న గారి జీవిత విధానాన్ని వారి యొక్క భావాలను అందజేయాలనేది నా యొక్క అభిమతం. వారికి ఇప్పటి వరకు సముచితమైన స్థానం దక్కలేదని, ఇప్పటికైనా వారిని గౌరవించాలని నా ఆశ నా ఆరాటం.వారి మనవరాలిగా నా విన్నపం....



**డాక్టర్ రాధా కుసుమ**
వ్యవస్థాపక అధ్యక్షులు
కుసుమ ధర్మన్న కళాపీఠం